శ్రీరస్తు

# సుందరసునీతి

మొదటి భాగము

ఇది

యినంపుంపు సుందరరామయ్యగారిచే

రచియింపఁబడి

నేలంటి భావనారాయణరావుగారిచే

ప్రకటింపఁబడి

మొదటి కూర్పు 1000

రాయవరము,

శ్రీ మేరీ ముద్రాలయమున

మస్కిటి సత్తిరెడ్డిగారిచే ముద్రింపఁబడిన

౧౯౧౧



వెల ౧—౩—౬.

శ్రీరస్తు

శుభమస్తు — అవిఘ్నమస్తు

శ్రీవేణుగోపాలమూర్తయేనమః

# సుందర సునీతి



క. పరసతులం దల్లి వలెఁ గను
పరధనములు మట్టిపెళ్ల ♦ పగిదిని భువిలో
బరజీవతతిని తనవలె
పరికించినవాఁడె [illegible] ♦ [illegible]నఁగున్

తా. తల్లి[illegible] స్త్రీలను తల్లివలె పరధనమును, తన పర జీవకోటిని మహా[illegible]త్ముఁ డనఁబడును.

క. తనువులు సిరి సంపద లివి
యనిత్యములు మృత్యు వెప్పు ♦ డ[illegible]దలఁచి తా
ననయము నృత్యము సేయును
గనుక, నరుఁడు ధర్మ మెప్పు[illegible] ♦ పాటింపనగున్

తా. శరీరము, ధనము, ఐశ్వర్యము లివి శాశ్వతములు కావు. మృత్యుదేవత నెత్తిపై నెప్పుడు నాట్యమాడుచుండును. కాఁబట్టి మనుజుఁ డెప్పుడు తప్పుదే ధర్మ మాచరింపవలెను.

క. తనధనము భూసు[illegible]యు
తన తా[illegible]ంబ [illegible] ♦ [illegible]

తన ప్రాణము స్వామి పనికి
వినియోగించినదె, జన్మ • వినుతింపనగున్ 3

తా. తాను సంపాదించిన ధనము బ్రాహ్మణ వినియోగము క్రిందను, తన యౌవనము తన భార్యయందును, తన ప్రాణము స్వామికార్యము క్రిందను నుపయోగించిన వాని జన్మయే కొనియాడతగినది.

క. శిరము ప్రధానము మెయికిని
ఇరవుగ గన్నులు ప్రధాన • మింద్రియములకున్
శరము ప్రధానము నదులకు
మరియు రసములకుఁ బ్రధాన • మగుచవి భువిలోన్ 4

తా. శరీరమున కంతటికి ముఖ్యమైనది తల. ఇంద్రియములన్నిటికిని ముఖ్యము కన్నులు. రసములన్నిటికి ముఖ్యము చవి. నదులకన్నిటికిని ముఖ్యము నీరు.

క. పొత్తము వనితయు విత్తము
పొత్తుగ పరహస్తగతము • లైన మఱల పో
బొత్తిగ రాదిక వచ్చిన
చిత్తయి, భ్రష్టయి, తునుకయి • చేరును విధిగా 5

తా. పుస్తకము, స్త్రీ, ధనము ఇవి యితరులచేతఁ బడినరానేరావు ఒకవేళ వచ్చినచో పుస్తకము చినిగిపోయి వనిత చెఱుపఁబడి ధనము కొద్ది కొద్దిగా వచ్చును.

క. దోషము ద్రవ్యము మంత్రము
మానము జీవితము వంగ • మవమానములున్
గ్రాహక గృహకలహ మౌషధ

మానవ మొరులకుఁ దెలియ ♦ నీయరు ప్రాజ్ఞుల్ ౬

తా. ఆలి, విత్తము, మంత్రము, మానము, ఆయువు, కలయిక, అవమానము, ఇంటిలోనిపోరు, ఔషధము లీతొమ్మిది బుద్ధిమంతులగు వారితరులకుఁ దెలియనీయరు.

క. ఋణబంధముచే బశువులు
తనయులు, దారయు గృహములు ♦ తానొక్కను భువి నా
ఋణ మపసరిల్లగ నవియె
చనుగా తమ దారిఁ గొని వి ♦ చార మదేలా? ౭

తా. ప్రతిమనుజునకును పూర్వజన్మసంచితమువలన ధనము పశువులు, పుత్రులు, పెండ్లాము ఇండ్లు సంభవించును. ఆపూర్వజన్మసంచితమగు ఋణము తీరగానే వాటియంత అవియే విడచిపోవును. అందులకై దుఃఖింపరాదు

క. అతిలోభుం డతిక్రోధుఁడు
క్షితిపై పరదూషణుండు ♦ క్రియాశూన్యుం డై
గతి నల్వురు శ్వపచులు పీ
రలె నీచులు జాతి శ్వపచ ♦ యూప్యుల కంటే. ౮

తా. మిక్కిలి లోభి యగువాఁడు, దీర్ఘకోపము గలవాఁడు, యితరులను దూషించువాఁడు, పని చేయు వానివలె కనుపించి చేయవలసిన సమయము వచ్చినప్పుడు మున్నట్టుండువాఁ డీనలుగురు చండాలజాతి యందు బుట్టిన నీచులకంటె పరమనీచులుగా నెంచవలెను.

క. తనసంపాదన ముత్తమ
మనఘా! పితార్జితంబు ♦ మధ్యమ మగుగా

గన భ్రాతృ విత్త మధమం
బనయము స్త్రీవిత్త మెన్న • నధమాధమగున్ ॥

తా. తానుగడించిన సొమ్ముచే జీవించుట శ్రేష్ఠమము. పిత్రార్జిత సంబంధమైన ధనమువలన జీవించుట కొంచెపడుము. సోదరులు సంపాదించిన విత్తమువల్ల బ్రతుకుట నీచము. స్త్రీ సొమ్ము వల్ల పొట్ట పోసుకొను టంత నీచ మింకలేదు.

క. ఉత్తమమగు కాలజీవము
మాత్రుగ వాణిజ్యము కృషి • లని మధ్యమమౌ
గాత్రిగ దాస్యం బధమము
మిత్తియె మేలు గిలుబాడు • మిడుకుట కంటెన్ ॥ ౧౦

తా. కాలవృత్తి వలన జీవించుట మిగుల మంచిది. వర్తకము వ్యవసాయముల వలన బ్రతుకుట మధ్యమము. సేవకావృత్తి వలన జీవించుట పూర్తిగా నీచము. అర్థమాడి బ్రతుకుట కంటె చచ్చుటయే మేలు.

క. తనబుద్ధి సుఖము నిచ్చును
వెనయఁగ గురుబుద్ధి యొసఁగు • నెక్కువ సుఖమున్
వినవో పరబుద్ధి చేటు
చనువుగ స్త్రీబుద్ధి విన్న • చావున్ దెచ్చున్ ॥ ౧౧

తా. తనబుద్ధి సౌఖ్య మొసఁగును. గురువుబుద్ధి మఱింత సౌఖ్యమును దెచ్చును, పరబుద్ధి హాని చేయును. స్త్రీబుద్ధి చావును గూర్చును

క. తిన్నగ వాకిట నున్నది
యన్నా! యతిథిని త్యజించి • యాపోశనమున్

గొన్నయది సురాపానం
బన్నము గోమాంసతుల్య • మగుగాభువిలోన్ ౧౨

తా. భుజించెడి సమయమునకు వాకిటకేతెంచిన అతిథిని ఇడటపెట్టి ఆపోశనము పుచ్చుకొన్న వానీయకల్లుతో సమానము. అన్నము ఆవుమాంసముతోఁదుల్యము.

క. తిలకించిన వ్యాకుల మగు
తలపడిన ధన క్షయంబు • దరిసిన పాపం
బలవడును గాన లంజెకె,
లలరుగ ప్రత్యక్షరాక్ష • సాంగిసలుగుగా ౧౩

తా. చూచినయెడల చిత్తవైకల్యము, అంటినయెడల ధనక్షయము కలసినయెడల పాపము సంభవించును గాన వేశ్యలు ప్రత్యక్షరాక్షసులని యెఱుగవలెను.

క. ఏపనికైనను ముగ్గురు
బాపలు,క్షత్రియు లిరువురు • వైశ్యులయిదుగుర్
కాపులు నల్వురు పోయిన
నాపనికాదెన్నటికిని • నరయఁగనవనిన్ ౧౪

తా. ఏదైనా కార్యార్థము వెడలునప్పుడు ముగ్గురు బ్రాహ్మణులు ఇద్దరు రాజులు, ఐదుగురుకోమట్లు, నలుగురుకాపులు వెడలిన ఆపనికాదు.

క. ఏపనికై చనునప్పుడొక
బాపం డిద్దఱొడయంద్రు • వైశ్యులుముప్వుర్
కాపులు పలువు రెదురయిన
నాపనికాదెన్నటికిని • నరయఁగ నవనిన్ ౧౫

తా. పనిమీఁద వెడలినప్పుడు తోఁటివాఁడు గాని, రాజుబిడ్డఁడుగాని, కోమట్లు మొదలగువారుగాని, కాపులు మొదలగువారుగాని, ఎదురువచ్చిన అపశకునము లేదు

క. దినమును సూర్యుఁడు, శశి రా
త్రిని, ధర్మము త్రిభువనముల ♦ దీపింపఁగ జే
సిన గతి, గుణవంతుండగు
తనయుఁడు దీపింపఁజేయు ♦ తనకులము ధరన్ ౧౩

తా. పగటిని సూర్యుఁడు, రాత్రిని చంద్రుఁడు మూఁడులోకములను ధర్మము ప్రకాశింపఁజేసినట్లు గుణవంతుఁడైన కుమారుఁడు తనకులమును ప్రకాశింపఁజేయును.

క. హితము గోరు నతఁడె పిం
దతులితముగ సాకినతఁడె ♦ అయ్య, విశ్వాసం
బితముగ జూపు నతఁడె చెలి
అతిసుఖమొసఁగూర్చునదియె ♦ యగు భార్య భువిన్ ౧౪

తా. మేలును గోరువాఁడె చుట్టము, బాగా పెంచినవాఁడె తండ్రి విశ్వాసము చూపువాఁడె చెలికాఁడు, మిక్కిలిసౌఖ్యమును కూర్చునదియె భార్య

క. ధనము గడించుట దుఃఖం
బనయముగాఁచు టొకదుఃఖ ♦ మది వ్యయమును నా
శనమగునని దుఃఖము కా
వున దుఃఖాస్పదమగు ధన ♦ ముంచఁగనేలా? ౧౫

తా. ధనమును సంపాదించుటయం దొకదుఃఖము, మగలదానిని కాపాడు టొకదుఃఖము, దానిని ఖర్చుబడకుండా నశించకుండ నిల్పు టొకదుఃఖము. ఇట్టి దుఃఖములకు కారణభూతమైన ధన మెందులకు?

క. హరుఁడైనన్ హరియైన చ
తురాననుండు సురలైన • దుడువం గలరే
శిరమున లలాటలిఖితము
నరమాత్రులచేతఁ దుడువ • నగునే యెంచన్ ౧౯

తా. శివుఁడైనను, విష్ణువైనను, బ్రహ్మయైనను, దేవతలైన నుదుట వ్రాసిన వ్రాత దుడుపలేనప్పుడు మనుష్యమాత్రులచేత నేమి కాఁగలదు?

క. తెలివినొసంగును నాజ్యం
బలవడఁ జేయుఁగద క్షీర • మధికాయువునున్
కలిగించు వ్యాధిఁ గూరలు
పలలము పలలమును వృద్ధి • పఱచును విధిగా ౨౦

తా. నేయివలన బుద్ధిబల మెక్కువగును, పాలవలన ఆయువు వృద్ధి నొందును, కూరలవలన వ్యాధులు కలుగును, మాంసము మాంసమును వృద్ధి పొందించును.

క. సంతోష ధైర్య సాహస
మెంతయు విక్రమము బుద్ధి • నెంచ బలము తా
నెంతయుతె కలిగి యుండునొ
యంతయు దైవబల మొందు • నవనిని విధిగా ౨౧

తా. సంతోషము, ధైర్యము, సాహసము, విక్రమము, బుద్ధి, బలము ఈ యారుగుణము లెవని యం దెంత యెక్కువగా నుండునో వానికి దైవబలము గూడ నంత యెక్కువగా నుండును.

క. సంతుష్టి లేని ద్విజుఁడును
సంతుష్టి గలట్టి నృపుఁడు • స్వాంతసమున

ఏడెముగల స్త్రీ [illegible]
[illegible] బిడియంబు లేని ♦ యింతియు చెడుగా ౨౨

తా. [illegible] బ్రాహ్మణుండు, తృప్తిగల రాజు, సిగ్గుగలవేశ్య, సిగ్గు [illegible] చెడిపోవుదురు.

క. వేదము [illegible] మూలం
బాధారము భార్య భవన ♦ మంత్ర[illegible]వ్యం
బాపద వగు ధాన్యమునకు
సాదరమగు ధనము ప్రాపు ♦ జగమున కెన్నన్ ౨౩

తా. బ్రాహ్మణునకు వేదమే ముఖ్యము, గృహమునకు భార్యయే ప్రధానము, ధాన్య[illegible] సేద్యమే మూలము, జగత్తునకు ధనమే విధానము.

క. ఖరముల కాలిదుమారము
సరిపిడము [illegible] పదరెడ, నుజ ♦ [illegible] డంబున్
పొరసిల మూప్చిన ధూళియు
శరీరమున కంటనేని ♦ [illegible]పద పోవున్ ౨౪

తా. గాడిదలు, స్త్రీలు, మేకలు వీటికాలిధూళి చీపురుతో నూడ్చిన దుమ్ము శరీరమునకంటిన ఐశ్వర్యము తొలగిపోవును.

క. కలుపుండదు కృషీవలునకు
నరునకురాదు కలుషంబు ♦ జపమూలమునన్
పొరయదు మౌనమున తగవు
బెరియదు జాగ్రతగనుండ ♦ వెలపెవుడు[illegible]విన్ ౨౫

తా. సేద్యము చేయువానికి కలుపుండదు. జపమొనర్చువానికి పాప

[illegible]దు. మానవ గ్రహమునకు జగడము లుండవు. జాగ్రతగుండువాని కెవిధమైన భయము కలుగదు.

క. పరభావ మెఱిఁగి మసలుట
మఱి మాటల కొనసంగుటయును ♦ మాటకు సరిగా
ఉఱిదికి మించని కోపం
బెఱిఁగి చరించిన యతండె ♦ ప్రేమకుఁడు భువిన్ ౧౮

తా. ఇతరుల మనసెఱిఁగి మసలువాఁడును, మాటకు సరియైన మాటలు చెప్పువాఁడును తనదార్ఢ్యమును మించని కోపము నెఱిఁగి సంచరించువాఁ డెవ్వఁడైతే కలఁడో వాఁడే ప్రేమకుఁడు.

క. విషమన నది విషము గాదు
విషమను [illegible] ♦ విషమే [illegible]
విషమోహ [illegible], [illegible]
[illegible] ♦ [illegible] ౧౯

తా. [illegible] నది విషము కాదు. [illegible] విషము. [illegible] ముక్తి [illegible] గాని [illegible] పుత్ర [illegible] విషము [illegible] మెఱుఁగుదురు.

క. శత [illegible]
శతసంఖ్య ధనము గలవాఁడు ♦ [illegible]
శతమాయు పతి రాజు అగా
శత శ్లోకము లెఱుఁగువాఁడు ♦ చదువరి భువిలో ౨౦

తా. నూఱుమాడలు కలవాఁడే ధనికుఁడు. [illegible] వాఁడే [illegible], [illegible] [illegible]

వాఁడే పండితుఁడు.

క. శకటమున కైదు మూరలు
ప్రకటితముగ తురగమునకు ♦ బదియగుమూరల్
అకటా! కరికి వేమూరలు
మకరపు దుష్టునకు దూర ♦ మందంగవలెన్ ౨౯

తా. బండికి నైదు మూరల దూరమందును, గుఱ్ఱమునకు బదిమూరలను, ఏనుగునకు వేయిమూరలను, దుష్టునకు నిక్కలి యొక్కటదూరమందు నుండవలెను.

క. నాలుకయే సిరి గూర్చును
నాలుకయే బంధు మిత్ర ♦ నయము ఘటించున్
నాలుకయే వెతఁ గూర్చును
నాలుకయే చావుఁ గూర్చు ♦ నగుగా మహిలోన్ ౩౦

తా. నాలుక వలన సిరి యొనగూడును, నాలుక వల్లనే చుట్టములు స్నేహితులు కలుగుదురు. నాలుకయే దౌర్భాగ్యమును గూర్చును. నాలుకవల్లనే చావుకూడా సంభవించును.

క. ఆలినుఁబు బాలురు మనిసా
ళ్ళాతులు లక్ష్మియును పడఁతుక ♦ లీల్యమనుగున్
సతతంబు కలిమి లేముల
గతిఁ దలఁపక మొ ధనమును కూ ♦ గాంచుతురుగా ౩౧

తా. యజమానుని, పిల్లలు, గ్రామాలు, అల్లుళ్ళు, స్త్రీలు వీర లైదుగురు భాగ్యము లేనివాని తలంపక ధనము కొరకు బాధింతురు.

క. కొఱగాని సఖీసుతులను
కొఱగామియె దేశ మూరు ♦ కొఱగాని పురిన్
కొఱగాని బంధు మిత్రుల
పరిత్యజించి విపుదప్రగ ♦ పరగుట లెస్సా 32

తా. చెప్పినట్లు వినని భార్యాపుత్రులను, అనుకూలముగ నుండని దేశము, ఊరు, పట్టణమున్ను, దుర్గుణములుగల బంధువులను, మిత్రులను విడిచిపెట్టి దూరముగా నుండుటయే మంచిది.

క. ఆహారము స్త్రీగుణాంబగు
నాహారిన జతుర్గుణంబగు ♦ నెవ్వగ మహిలో
సాహసము షడ్గుణంబగు
మోహం బష్టగుణమగుచు ♦ పొలతికి నెన్నన్ 33

తా. స్త్రీకి పురుషునికంటె భోజనము రెండు రెట్లు, ఆలోచన నాలుగు రెట్లు, తెగువ ఆరు రెట్లు, కామము ఎనిమిది రెట్లుండును.

క. పోరాటకు తారసిగ రిపులతో
పోరాడు నప్పుడు వ్యవహార ♦ భోజనములను
గ్లారయు గీతము నటనము
కూరిమి వాయిదముపట్ల ♦ కొనరాదు గ్రహన్ 34

తా. శత్రువులతో పోరునప్పుడు వ్యవహార భోజనాదులయందు గీతము నటనము వాయిద్యము లొనర్చునప్పుడు సిగ్గు పడరాదు.

క. కులమును, రూపము, ప్రాయము,
కలిమియు గలిగుండి విద్య ♦ కలిగుండనిచో

తెలుగున? ఫలాసకసుమము
చెలువు కలిగి తావిలేకఁ ♦ తెలఁగనికృతిన్ ౩౫

తా. మోదుగపూవు ఎట్టి రంగుగలిగి మిక్కిలి సుందరమైనదియై నను వాసనలేని కారణమున ప్రకాశించని గతిగా, మంచివంశము, అందము, యౌవనము, భాగ్యము కలిగి యున్నప్పటికి విద్యాగంధములేని మనుజుఁడు ప్రకాశింపఁడు.

క. కోకిలకు స్వరమె రూప, మ
నాకారికి విద్యరూప ♦ మతివకు రూపం
బాకద పాతివ్రత్యం
బేకద రూపంబు శాంతి ♦ ఋషులకు మహిలోన్ ౩౬

తా. కోకిలకు కంఠస్వరమును, కురూపికి విద్యయును, స్త్రీకి పాతి వ్రత్యము, మునీశ్వరులకు నోర్పు నిజ యందమును తెచ్చును.

క. బలమా ఖగములకు నభము
బలమా దుర్బలులకు నర ♦ పతులు ధరిత్రిన్
బలమా మీనముల కుదకము
బలమా కద రోదనంబు ♦ బాలుర కెన్నన్ ౩౭

తా. పక్షులకు ఆకాశము, దుర్బలురకు ప్రభువులు, చేపలకు నీరు, బాలురకు నేడ్పు బలము.

క. శిరమున విషముండుఁగల
కరయంగా దోఁకనుండు ♦ నగు తేలునకున్
హరులకుఁ గోఱల నుండును
విరివిగ నొడలంతయుండు ♦ వెడఁగుకు విషమున్ ౩౮

తా. ఈఁగలకు తలయందును, తేలునకు తోఁకయందును, పాములకు కోఱలయందును, దుర్మార్గునకు శరీరమంతటను విషముండును.

క. పొత్తము నందలి విద్యయు
చిత్తరిచేఁజిక్కినట్టి ♦ విత్తము లివి పో
హత్తుగ సమయంబు నకున్
బొత్తుగ నుపయోగపడవు ♦ పుడమిం గాంచన్ ౩౯

తా. పుస్తకాపేక్షగల చదువు, ఆడుదాని చేతఁజిక్కిన ధనము లివి సమయమున నుపయోగమునకు రానేరవు.

క. తరునకు వయసు వసంతము
పురుషునకును యౌవనంబు ♦ పోల్పఁగ ధనమా
తరుణికి భాగ్యమె తరుణము
వర విద్వాంసునకు విద్య ♦ ప్రాయంబుగఁదా ౪౦

తా. చెట్లకు వసంతఋతువు, పురుషునకు ధనము, ఆడుదానికి భాగ్యము, పండితునకు విద్య యివి యౌవనం బొసంగును.

క. వనధిని గురిసిన జడి, యా
కొననట్టి మనుష్యున కొసఁ ♦ గోగిరము భువిన్
ధనవంతున కిడు దానము
ధనహీనుని ప్రాయమును వృ ♦ థాయగునుగఁదా ౪౧

తా. సముద్రములో గురిసిన వాన, ఆకలిలేని వానికి పెట్టెడు భోజనము, భాగ్యవంతున కొసఁగు దానము, భాగ్యములేని వాని యౌవనము లివి వ్యర్థములు.

క. చోరుని హింసించుటయును
ఘోర మనక దాసికిఁదలఁ ♦ గొఱిగించుట, సం
గాడితో వాకొనకుండుట
దారను శయ్యఁజేర్ప కుంట ♦ దండనమగుగా ౪౨

తా. దొంగను హింసించుట, దాసీజనానికి తల గొఱిగించుట, స్నేహితునితో మాటాడకుండుట, భార్యను శయ్యమరలనీయ కుండుట వారివారికి తగిన శిక్షలు.

క. కౌమారంబున తండ్రియు
ప్రేమను తారుణ్యమందు ♦ ప్రియుఁడును, వృద్ధా
రాముగ ముదిమిని కొడుకుఁడు
భామను రక్షించు, లేదు ♦ స్వైరము చెలికిన్ ౪౩

తా. చిన్నతనమందు తండ్రి, యౌవనంబున మగఁడు, ముసలితనంబున కుమారుఁడు, స్త్రీని కాపాడును గాని ఆమెకు స్వాతంత్ర్యము లేదు.

క. కనినయతం డుపనయనం
బొనరించిన యతఁడు, విద్య ♦ బోధించినాతం
డనువుగ వెత మాన్పినతఁ, డ
శనమిడు నతఁడగు నరునకు ♦ జనకు లయిదుగురున్ ౪౪

తా. కనుకొని కన్నవాఁడు, ఉపనయనము చేసినవాఁడు, విద్య చెప్పినవాఁడు, భయమును మాన్పినవాఁడు, అన్నమిడువాఁడు నరునకైదుగురు తండ్రులు.

క. ధనహీనున కీడు దానము
మును పూజ యొఱుఁగని గుడికి ♦ పూజకొలువుటల్

విను దిక్కు లేని పీన్గుఁ గ
హానమీ మూఁడశ్వమేధ ♦ యాగఫలమిడున్ ౪౫

తా. బీదలకు దానము చేయుట, పూజలేని గుడికి పూజచేయించుట, దిక్కులేని పీన్గును తగుల బెట్టించుట, ఈమూటివలన నశ్వమేధ యజ్ఞ ఫలము సంభవించును.

క. ఈవియు ప్రియ వక్తృత్వము
భావలయము నందు ధైర్య ♦ ముచితజ్ఞ యుక్
భావింప సహజ గుణములు
రావలెనని నేర్చుకొన్న ♦ రావుగ జగతిన్ ౪౬

తా. దానము చేయుట, ఎదుటివారి మనసాకర్షించునట్లుగ మధురముగా మాటాడుట, ధీరత్వముగానుండుట, లాభనష్టముల గనిపెట్టి తెలిసికొని గలిగియుండుట యీనాలుగు పుట్టుకతో రావలెను, గాని యొకరిని చూచి నేర్చుకొనవలెనన్న పట్టవు.

క. పరగడుపున నమృత ఫలము
పరగుగ భోజనము పిదప ♦ బదరీ ఫలమున్
తరుచు కపిద్ధము దినవలె
వరయుగ కదలీ ఫలంబ ♦ నారోగ్యమగున్ ౪౭

తా. పరకడుపున నుసిరిక కాయయు, భోజనానంతరము రేగుపండును ఎల్లప్పుడు అరటిపండును తినవలెను. అట్టి పండ్లవలను జబ్బు నిమ్మను.

క. పరపీడన పాపంబగు
పరోపకారంబు పుణ్యఫలమని మదిలో

పరయ వలె మనుజునకిదియె
తెలుపుగ బోధించు శాస్త్ర ♦ తాత్పర్య మిలన్ ౪౮

తా. ఇతరులను దుఃఖింపఁ జేయుటయే పాపము. ఇతరులను సంతోషింపఁ జేయుటయే పుణ్యము అని మనుష్యునకు తెలుపుగ నీసంగతులే శాస్త్రములు బోధించును.

క. సతి గయ్యాళిది యైనను
హితుఁడు కుటిలుఁ డైన కోప ♦ భృత్యుం డైనన్
క్షితి నురగియుగ్ని గృహమయిన
అతి దుఃఖము సహనము మఱి ♦ నా పాయుగున్ ౪౯

తా. చెప్పినట్టు వినని భార్య, కుత్సితమైన మనసు గల స్నేహితుఁడు, కోపము గల నౌకరు, పాములతోఁ గూడిన యిల్లుగలవాని బ్రతుకు మిగుల విచారమే గాక, మరణాన్తక మగును.

క. పరదేశంబున సఖ్యము
నాదకరణము, ప్రియము బంధు ♦ లగును ధనాధ్యుల్
పాదకొని యుండరో, నిలువ
రాదా దేశమున నెక్కు ♦ యహా మైనను గాం ౫౦

తా. విద్య, గౌరవము, ప్రేమ, చుట్టములు, భాగ్యవంతులు లేని దేశంబున మనుష్యుఁ డెంత గొప్పవాఁడైనను నుండఁగూడదు.

క. బాపఁడు తన గృహమున, నృ
పాలుఁడు తన పాలనమున ♦ ప్రభువు తనవారన్
జాలగ పూజింపఁ, గపియె
హోమాద్రి పిలాతులుండు ♦ ప్రకాశించును ౫౧

తా. మూర్ఖుఁడు తనయింటియందున, రాజు తన పరిపాలనములోన గొప్పవాఁడు తన యూరునందున పూజింపఁబడుదురు. విద్వాంసుఁడన్ని దేశములయందును పూజ నొందును.

క. సిద్ధుఁడగు కొమ్ముల యెద్దును
పిడియును లేనట్టి విధవ ♦ [illegible]
చెడుచును సెలఁగిన శూద్రుని
కడు సింగారము గావింప ♦ గాసింపుదురే ౧౨

తా. పొడవైన కొమ్ములుగల యెద్దును, [illegible] విధవరాలును, [illegible] చెడిన శూద్రుని [illegible].

క. లవణము పద్మాకరము
కృపాణము పగిది [illegible] ♦ [illegible]
సిపుణుఁడౌత శ్రీచందనమై
మెప్పుగ తలిపిన మాటలిఁక పట ♦ శూద్రుఁడుగుమనుగాల్ ౧౩

తా. తామర పద్మము వంటి ముఖము, [illegible] వంటి మనసు, చల్లని మంచి గంధమువంటి మాటలు, ఏవేళ [illegible] నటించుటయు ధూర్తుని లక్షణములు.

క. తల్లియు లేనట్టి బిడ్డయు
వల్లభుఁడును లేని యువతి ♦ ప్రాయము, శాంతం
బుల్లము లేని తపమును
పుల్లన లేనట్టి తిండి ♦ భువిలో వృథయౌ ౧౪

తా. తల్లి లేనిబిడ్డ, భర్తలేని స్త్రీయొక్క యౌవనము, శాంతము

లేని తపస్సు, ఫలుపులేని భోజనము లివి వ్యర్థములు.

క. వన్నెకు ముఖ్యము పావడ
కన్నెకు ముఖ్యము గుణంబు ♦ గానికి ముఖ్యం
బెన్నఁగ ప్రియవచము ♦ ద్విజునకుఁ
బన్నుగ ముఖ్యంబు విద్య ♦ వసుధాస్థలిలోన్. ౫౫

తా. అలంకారమునకు వసనము, ఆడుదానికి మంచిగుణము, భోజనమునకారగింపు, బ్రాహ్మణునకు చదువు ప్రధానములు.

క. గుణవతియగు నిల్లాలును
వినవిన బాల్గారు నిసుఁగు ♦ వేమక మాటల్
అనయము రాజాదరణం
బనుమతి విడిచిన భుక్తి ♦ యమృతోపమమౌ ౫౬

తా. గుణముగల భార్య, పిల్లవానియొక్క ముద్దుమాటలు, రాజుయొక్క సన్మానము, ఇష్టముతో పెట్టిన భోజనము లివి యమృతముతో సమానములు.

క. కాషాయ దండ ముండుట
భూషింపగఁబడుగదయతి ♦ మూర్ఖుండవనీ
దోషజ్ఞుఁడవని నడవడి
మోసము కల్పితవధికా ♦ యోగిదిగా ౫౭

తా. విద్వాంసుఁడు కానిమ్ము కాకపోనిమ్ము, ప్రవర్తన మంచిది కానిమ్ము కాకపోనిమ్ము కాషాయదండ ముండుటచే యతీశ్వరుఁడు పూజార్హుఁడు.

క. తడయక సర్పము నకుఁ బా
లిడగా విషము క్రియ మారి ♦ యొసఁగెడు భంగిన్
చెడుగు కుపకార మొనరుపఁ
గడ కపకారంబె యగును ♦ క్రౌలును గాకే ౫౮

తా. పాముకు పాలు పోయుట విషముక్రింద మారెడు భంగి దుర్మార్గునకు మేలు చేసిన కీడుగా పరిణమించును.

క. ముసలితనము, యాచించుటయును,
అప్పును, చౌర్యంబు, రోగాని ♦ వ్యభిచారంబున్
నిష్ప్చరంబు కుడుచుం
కప్పా! యెంగిలాన్న మష్ట ♦ కష్టము లివిగా ౫౯

తా. ముసలితనము, యాచన, అప్పు, దొంగతనము, జబ్బు, జారవృత్తి, దరిద్రము, ఎంగిలన్నము తినుట యివియే అష్టకష్టము లగును,

క. దాసీజనములు, భృత్యులు
వారిగ చుట్టాలు సుతులు ♦ వాహన చయమున్
శాశ్విల్లు పదార్థ గణము
భూషిత ధనధాన్య మష్ట ♦ భోగము లివిగా ౬౦

తా. దాసీలు, భటులు, చుట్టములు, కుమార్లు, వాహనములు, అనేకమైన వస్తువులు, ధనము, ధాన్యము లివియె అష్టభోగము లగును.

క. మారుతము మక్షికంబును
వారాంగన మూషికంబు ♦ వడి యాచకుడుం
జారయు మునసబు కరణము

పీకేసుంగు కెప్పుడు పెరల ♦ పీడింతురుగా ౬౧

తా. గాలి, ఈగ, కళ్ళు, ఎలుక, బిచ్చగాడు, ముసలి, కరణము వీరేడుగురును ఇతరులను బాధింతురు.

౪. దొరవలె భార్యయు బిడ్డలు

పరికింతురు దైవమార్గ ♦ బంధుసఖులకో

భాగ్యము గల్గిన

ధనికుని, గాన ♦ [illegible] ౬౨

తా. భాగ్యవంతుని అందరును దొరవలె చూతురు. చుట్టములు, [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible].

౫. [illegible] పాలు [illegible]

[illegible] ♦ [illegible]

[illegible] వేదము [illegible]

[illegible] ♦ [illegible] ౬౩

తా. కపిలగోవుల ఆవుపాలు త్రాగినను, బ్రాహ్మణస్త్రీతో భోగించినను, వేదము చదివినను శూద్రుడు నరకాలయమును పొందును.

౬. లోకవ్యవహారంబునకు

[illegible] తెలుపు, [illegible] దయ ♦ దాక్షిణ్యములు

లేకున్న నైదు గుణములు

చేకొన దగదట్టివాని ♦ [illegible] ౬౪

తా. ప్రపంచ సంబంధమైన జ్ఞానము, ధర్మము, దయ, ప్రేమ,

మొగమాటము లేకైదును లేనివాని చెలిమి చేయరాదు.

కం. గురుతర ప్రసవావేదన
యెఱుఁగని గతి గొడ్డురాలు ♦ నెంచగ భువిలో
నెఱుఁగునె? విద్యాహీనుఁడు
సరసపు కవి పల్కులందు ♦ చాతుర్యములన్ ౬౫

తా. బిడ్డలు కనునప్పుడు పడెడిశ్రమ, గొడ్డురాలు తెలియని గతిగా విద్యావంతుని పల్కులయందలి సరసమును, విద్యలేనివాఁడెఱుంగఁజేరడు.

కం. వినుత్యాగ గుణము శౌర్యము
గణుతింపఁగఁదగు కవిత్వ ♦ గాంధర్వంబుల్
జననముతో గలుగవలె
ననువుగ నవి నేర్చుచేత ♦ నలవడవు కదా ౬౬

తా. ఈవి, శూరత్వము, కవిత్వము, గానము లివి పుట్టుకతోడనే రావలెను గాని కష్టపడి నేర్చుకొన్నను రానేరవు.

కం. క్షీరాబ్ధిని తరచెడు తరి
శౌరి రమాసతిని, విషము ♦ శంభుండును గొం
టారయ భాగ్యానుసరణ
కారణమున వారివారి ♦ కబ్బును ఫలముల్ ౬౭

తా. పాలసముద్రమును త్రచ్చినప్పుడు, విష్ణువు లక్ష్మీదేవిని శివుఁడు విషమును పొందుట చూడఁగా వారివారి పుణ్యమున ననుసరించి ఫలము సంభవించును.

కం. దారాత్మజులకుఁ గేహము

నారయ ఋషిశ్రాద్ధ ముదయ ♦ మాభ్ర స్తనితం
బాలా! మేషయుద్ధం
బారంభము నధికము క్రియ ♦ కల్పంబగుగా ౬౮

తా. ఆలుఁ మగల మధ్య కయ్యము, యతీశ్వరుని పితృకర్మము, ఉదయ మేఘాడంబరము, మేకపోతుల పోరాటము లివి ప్రారంభమున నెక్కుగాను క్రియకు స్వల్పముగా నుండును.

క. నాథుఁడు లేని వరూథిని
వేద మెఱుఁగని ద్విజున కిడు ♦ వితరణము, వంధ్యా
పైదలి యందము, దక్షిణ
సాదరముగ నొసఁగనట్టి ♦ సవనము వృథయౌ ౬౯

తా. సేనాపతి లేని సైన్యము, వేదాధ్యయనము లేని బ్రాహ్మణున కిచ్చు దానము, గొడ్డురాలి యందము, సంభావన లేని యజ్ఞము లివి వ్యర్థములు

క. కోపము యముని సమానం
బాసెన్నఁగ వైతరిణికి ♦ నగుగల మగు, సం
తోసము నందన వనమౌ
భాసురమగు విద్య వేల్పు ♦ పసి, యగు వసుధన్ ౭౦

తా. కోపము యమునితోఁ దుల్యము, ఆశ వైతరణీ నదివంటిది, అ సంతోషము దేవేంద్రుని యుద్యాన వనమున కీడు, ప్రకాశమానమైన విద్య కామధేనువుతో సమానముగును.

క. సారము లేనిదె యగు నం
సారమయిన శ్వశురు గృహము ♦ సారము కలదా
కారణమున క్షీరాబ్ధిని

శౌరియు, హిమగిరిని శివుఁడు ♦ శయినించిరిగా ౭౧

తా. సంసారమునందు సారములేనిది యని యెంచిఁగినప్పటికి అత్త మామల గృహము సారము కలదని యెంచి పాల వారాశిని విష్ణువు, హిమ పర్వతమున శివుఁడును శయినించిరి.

క. ధనమును దారాపుత్రా
ద్యనుపమ జీవనము వయసు ♦ లస్థిరమగుగా
నొనరించిన ధర్మంబం
దొనఁగూడిన యశము రెండు ♦ నూడునస్థిరమై ౭౨

తా. ద్రవ్యము, ఆలుబిడ్డలు, బ్రతుకు, యౌవనము ఇవి అస్థిరములు. తానుచేసిన ధర్మకార్యము దానివలన గలుగు కీర్తి యీరెండును స్థిరములు.

క. కలిమి తనంతట వచ్చును
నలకొనికొబ్బరికాయలోని ♦ నీరముగతిగా
కలిమి తనంతట తొలఁగును
వలనుగ కరి తిన్న వెలగ ♦ పండటుమహిలోన్ ౭౩

తా. కొబ్బరికాయ యందలి జలము రీతిగా భాగ్యము తనంతట తా నేవచ్చును. ఏనుఁగు తిన్న వెలగ పండులోపలి గుంజు మాదిరిగా తనంతట తా నే పోవును.

క. రోగంబులు గల యూరను
త్యాగంబును లేని యూర ♦ తగదు వసింపన్
సాగ దగ పోకఁడై తెలుపని
నాగఁడగదు కొండతునను ♦ నలికాలంబున్ ౭౪

. రోగము గల యూరను, దానము లేని యూరను కాపురము చేయరాదు. ఒంటరిగా దారిని నడువరాదు. కొండ చివరను నిల్వకూడదు.

క. ఒరుఁడు ధరించిన పాదుక
లరయ వసనము, లుపవీత ♦ మలరుల క్రొవ్విరుల్
ధరియించి లలంకృతు లివి
మరి యొకఁడు ధరింపరాదు ♦ మంగళమగుగా ౨౫

తా. ఒకఁడు తాల్చిన పాదుకలు, బట్టలు, జన్నిదములు, పూలహారములు, పాత్రలు, అలంకారములు వీనిని మఱి యొకఁడు ధరింపరాదు.

క. ఊరును వాకిలి కింటికి
దారిని విడనాడి మాఱు ♦ దారిని పోరా
దారయ రాత్రుల యందు మ
హీరుహముల మొదటను వసి ♦ యుంపఁగరాదో ౨౬

తా. ఊరునకు, వాకిలికి, యింటికి మాఱు దారిని పోఁగూడదు. రాత్రుల యందు చెట్ల మొదట నిదురించఁగూడదు.

క. అపలతో, వైరిచెలులతో, త
స్కరులతో, ధూర్త సద్మ ♦ సంచారులతో
బరవనితలతో స్నేహం
బరయఁగ జేయందగదది ♦ హానియె యగుగా ౨౭

తా. విరోధులతోను, విరోధుల స్నేహితులతోను, దొంగలతోను, అన్యాయ ప్రవర్తకులతోను, ఇతరస్త్రీలతోను చెలిమి చేయుటకీడు కలుగును.

క. కారణము లేని వైర, మ

కారణమగా పగయు, గూర ♦ కానియెడన్ జే
కూరని సేవ, నయములే
కూరక మాటాడుటెంతు ♦ నొప్పదు మాన్యుల్ ౨౮

తా. కారణములేని వివాదము, కారణములేని పగ, కూరయినా కానిదైన కోరకనిసేవ, లాభములేని సంభాషణ చేయుటకు బుద్ధిమంతులొప్పకొనరు.

క. గుణవతులగు వనితలును, ర
త్నములను, సరసపుమాటలను ♦ ధర్మము, చదువున్
విను నానావిధశిల్పము
లను, గొనదగు నెచటనున్న ♦ బల్గుదానన్ ౨౯

తా. గుణవంతులగు స్త్రీలను, రత్నములను, మంచిమాటలను ధర్మము, విద్య, రకరకములైన పనులను ఎవరికడనున్నను గ్రహించవలెను

క. పరతంత్రమైన పని విడి
సరిగ స్వతంత్రమయిన పని ♦ సల్పగవలయున్
పరతంత్రమ్ములు దుఃఖము
మరి స్వాతంత్ర్యములు సుఖము ♦ మహి నేరికిఁగా ౩౦

తా. పరాధీనమైన పనిని విడిచిపెట్టి స్వాధీనమైనపనినే చేయవలయును. పరాపేక్షతోఁగూడిన పనులు కష్టములు. స్వాధీనమైన పనులు సుఖములు.

క. అప్పా! క్షేమమె యనిమొద
లెవ్వరికప్పుడె గతించు ♦ లేఁడగదె భువిలోఁ

జప్పగ నాయువు జీవికి
నిప్పగిదినినుండ క్షేమ ♦ మేలనగలుగున్ ౫౧

తా. "అప్పా కుశలమా?" యని యడిగెదరు. క్షణక్షణము జీవితములోనుండి ఆయువు తరుగుచున్నప్పుడికెక్కడి క్షేమము?

క. విద్యాన్నదానములలో
విద్యాదానంబు ఘనము ♦ విను మాయుష్కా
లుద్యోత్తియై తెలిపెడు
తధ్యముగ నన్న మొసఁగన్న ♦ దానంబపుడే ౫౨

తా. విద్యాన్నదానములలో విద్యాదానమే గొప్పది. విద్య బ్రతికియున్నంతకాలము సంపాదనమూలముగ తృప్తినొసఁగును. అన్నదాన మప్పటికప్పుడే తృప్తినిచ్చును.

క. పొందగ నుదయతుషారం
బుఁగురు మధ్యాహ్నమున ఘన ♦ నాదంబులమున్
సందడిడ నిర్మలాకస
మందుగ నొకనికలదో యిక ♦ మాదేశంబున్ ౫౩

తా. ఉదయమందున మంచుతుంపరులు గలిగి, మధ్యాహ్నము మేఘాడంబరమై సాయంత్రము నిర్మలమైన ఆకాశముగల దేశమును విడిచిపెట్టుము.

క. ఆయాశము లేనట్టి వృత్తి
చేయిల నాచరించుకొనవి జవన మిది నా
రాయణచరణధ్యానప
రాయణులకు తక్క గొలిక ♦ దన్యులకెపుడున్ ౫౪

తా. కష్టములేని చావు, చేయిసాచి యడుగకొనని బ్రతుకు లివి భగవంతుని పదారవిందములను స్మరియించువారికి తక్క యితరులకు దొరకదు.

క. కెమ్మోవి యమృతమధురము
క్రొమ్మిన ఘనకుచములందు ♦ కాఠిన్యంబున్
నెమ్మని కవితాపాకం
బిమ్మెయి ననుభవమున రస ♦ మెఱుఁగఁగ నగునుగా ౮౬

తా. అధరసుధారసముయొక్క మాధుర్యము, స్తనములకాఠిన్యము, కవిత్వమందలి పరిపాకము వీటియొక్క ఆనందరసము అనుభవముచే తెలియఁగ నగును కాని మాటలతోఁ జెప్పుటకు వీలులేదు.

క. మనుజులహృదయము, కృపణుని
ధనంబు, దుర్జనులమనము ♦ తరుణులచరితం
బెనయు పురుషుల యదృష్టము
కననేరఁడు వేల్పె? నరుల ♦ గతియననేలా? ౮౭

తా. మనుష్యులయొక్కమనస్సు, లోభివానిధనము, కృపణులచిత్తవృత్తి, స్త్రీలనడత, పురుషులయొక్క భాగ్యము లివి దేవుఁడే కనిపెట్టలేని వగు నరమాత్రులు కేమి తెలియును?

క. కష్టము, ముసలితనంబది
కష్టము నిర్ధనపుబ్రతుకు ♦ గనఁగాను మహా
కష్టము సుతశోకంబు
ఉత్కృష్టపుకష్టము క్షుద్బాధ ♦ యెంచ నరులకున్ ౮౮

తా. ముసలితనమొకకష్టము. దానికంటె ధనములేనిబ్రతుకు మరి

కష్టము. అంతకంటె ప్రశ్నోత్తరము మిక్కిలి కష్టము. వీటన్నిటికంటె అశక్తిబాధ మరీయెక్కువగుండి.

౮. [illegible] వైద్య [illegible]
ప్రథమము దగు యమునికంటె • వైద్యు[illegible]
[illegible] ప్రాణమొకొను ప్ర
[illegible] ప్రాణ[illegible] • వైద్యు[illegible]

తా. [illegible] వైద్యు[illegible]. [illegible] వైద్యు[illegible]. [illegible] ప్రాణమే [illegible]. వైద్యుడు ధన ప్రాణముల రెంటిని తీయును.

సీ. [illegible]ములు చేయ [illegible] • [illegible]
[illegible] చేయ [illegible] • [illegible]
[illegible]ములు చేయ[illegible] • [illegible]
[illegible] చేయ[illegible] • [illegible] ౮౯

తా. [illegible] చేయ[illegible] మిక్కిలి [illegible]. [illegible] మిక్కిలి [illegible]. [illegible] చేయ[illegible] [illegible]. [illegible] చేయుచున్నను [illegible] మాత్ర[illegible].

తే. దారిమొప్పుటాట, [illegible] • [illegible]
[illegible]మాటమాట, [illegible] • [illegible]
[illegible] దా[illegible] • [illegible]
[illegible] [illegible] • [illegible] ౯౦

తా. [illegible]గము, [illegible], [illegible], [illegible]

సేవ, దరిద్రదశలో జుట్టములు చూడవచ్చును. ఈదైదు నిప్పులేకనే శరీరమున దహించును.

తే. సింగములు మూడు పులులైదు ♦ శిశులుగనుచు
వాటి యన్యాయవర్తనంబున ♦ వసినంతు
మొదవు లొకటొకటిగ ♦ కొదమలీను
వాటి సత్యవర్తనబెంపు ♦ వసినంతు
గాన "ధర్మమేజయము" మొప్ప ♦ దైవగాని ౯౧

తా. సింహములు మూడు, పులు లైదు, పిల్లలగనినప్పటికి వాటి యన్యాయవర్తనలవలన వానిసంతు నశించుచున్నది. ఆవు లొక్కొక్క దూడనే కనినప్పటికి వాటి న్యాయవర్తనమువలన వానిసంతానము వృద్ధియగుచున్నది. ఇందువలన "సత్యమేజయము" అని తెలియుచున్నది.

గీ. పంచవర్షాంతరము దాక ♦ ప్రభువు భాతి
దశ వత్సరముల పర్యంతము ♦ దాసుని గతి
మీదట షోడశాబ్దము లాది ♦ మిత్రునివలె
సుతుల నెగడి తండ్రులు ♦ చూడవలయు ౯౨

తా. పుత్రులను ఐదేండ్ల వరకు రాజువలె, అటుపై పదేండ్ల వరకు భృత్యునివలె, పదియారేండ్లు మొదలుకొని చెలికానివలె తండ్రులు చూడవలెను.

క. ఉత్తమునికుండు నాగ్రహం ♦ బొకక్షణంబు
కనగ మధ్యమునకు ఘటి ♦ కాద్వయంబు
అధమునకు నొక్క హోరాత్రి ♦ మందెయుండు
పాపునకు మరణాంతము ♦ వఱకు నుండు ౯3

తా. ఉత్తమునకు కోపము క్షణము, మధ్యమునకు రెండు ఘడియలు, అధమునకు ఒక రేయి పవలు, దుష్టునకు మరణాంతము వరకు కోపముండును.

క. మానముహరించు దాసీస ♦ మాగమంబు
ధనముపోఁగొట్టు వేశ్యార ♦ తంబు భువిని
ఆయువు హరించు విధవావ్య ♦ వాయమరయ
జెఱచు గుణములన్నిఁటి పర ♦ స్త్రీలపొందు ౯౮

తా. దాసీసాంగత్యము వలన మానమును, వేశ్యాసమాగమము వలన ధనము, విధవా సంపర్కము వలన ఆయుష్షు, పరస్త్రీల పొందువలన గుణము లన్నియును చెడును.

తే. శిలపయిన బెట్టినటి గంద ♦ మలదుకొనుట
అంబున ప్రతిబింబస్వరూ ♦ పంబుగనుట
పిల్లిముట్టిన భోజ్యము ♦ విడక తినుట
ఇంద్రునకునైన సిరిచెడు ♦ చిట్టి పనులు. ౯౯

తా. రాతిపైన బెట్టిన గంధమును పూసుకొనుట, నీటిలో ప్రతిబింబమును చూచుకొనుట, పిల్లిముట్టిన ఆహారము తినుట ఈపనులవల్ల ఇంద్రుని వంటి వానికైన లక్ష్మి తొలఁగును.

తే. వసుధ శాస్త్రము విషమన ♦ భ్యాసునకును
చెలఁగు భోజనము విషంబ ♦ జీర్ణపరున
లీలయగు గోష్ఠి విషము ద ♦ రిద్రునకును
నెంచ పడుచు చెలి విషము ♦ వృద్ధునకును ౧౦౦

తా. అనభ్యాసునకు శాస్త్రమును, అజీర్ణునకు భోజనము, బీదకు వినోదకరమగు గోష్ఠి, ముసలవానికి పడుచుభార్య, విషతుల్యములు.

గీ. తనదు ప్రజ లొనర్చిన పాప ♦ మెనయు నృపునకు
నృపుని పాపంబెపుడు పురో ♦ హితుఁడు పొందు
పడఁతి పాపంబు పొరయు నా ♦ భర్త కవని
శిష్యపాపంబు గురునకుఁ ♦ జేరుకాదె ౯౭

తా. ప్రజల పాపము రాజునకును, రాజు పాపము పురోహితునకును సతి పాపము పతికిని, శిష్యుని పాపము గురువునకు జెందును.

గీ. జగతి నభ్యాస వశమున ♦ జదువు వచ్చు
పొలుపఁ గర్మ ననుసరించి ♦ బుద్ధి నడచు
కనఁగ నుద్యోగమును బట్టి ♦ ధనము కలుఁగు
భాగ్య మనుసరించియె ఫల ♦ ప్రాప్తియగును ౯౮

తా. అభ్యాసముచే విద్యవచ్చును, కర్మను బట్టి బుద్ధినడచును, యత్నము ననుసరించి ధనము లభించును, అదృష్టమును బట్టి ఫలము కలుగును.

గీ. వినుము చితి కంటె చింతయె ♦ ఘనమగునుగ
చితి దహించు నొడల సువులు త్య ♦ జించు పిదప
చింతయో దహించు మెయిని ♦ జీవముండ
గాన చింతను విడనగు ♦ మానవుఁడు ౯౯

తా. పాడకంటె చింతయే యెక్కువ, పాడ ప్రాణము పోయిన పిదప మెయిని దహించును, చింత జీవముండగనే శరీరమును తగులబెట్టును, గావున చింత విడచిపెట్టవలెను.

సీ. దుష్కులవతినైన గొను స ♦ ద్గుణములున్న
సత్తమ చదువు గొను హీన ♦ జాతుఁడైన

నగ్రధర్మకునగాను చం • డాలుఁడైన
కులము పని లేదు ముఖ్యము • గుణమెకాని ౧౦౦

తా. చెడ్డకులమందు జనించినను మంచిగుణములున్న స్త్రీనిగొనుము. తక్కువజాతి వాఁడైనను, మంచివిద్యయుండిన గ్రహింపుము. నీచకులుఁడైన నుత్తమగుణము పొందుము. గుణమే ప్రధానముగాని కులముతోఁబనిలేదు.

గీ. బాలుచే నయిన గ్రహించు • మేలునుకులు
శత్రువుచే నయిన పొందుము • సద్భావ
మిలమలముచే నయిన కాంచు • హేమమెప్పు
నైనను విషముచే నయిన న • మృతమువిధిగ ౧౦౧

తా. పిల్లవాఁడని యెంచక మంచిమాటలును, విరోధియని తలఁపక సద్భావమును, మలమనియెంచక నందుండి బంగారమును విషమని యెంచకయందుండి అమృతమును గ్రహింపవలెను.

ఉ. సత్యము తల్లి తీయనను
జ్ఞానము తండ్రి తెలుఁగు, ధర్మస
హోదర్యము తోడఁబుట్టునటు
లెంచ కృపామతి మిత్రుపోల్కి, నం
స్తుత్యప్రశాంతి భార్యగతి
యుత్తమసౌఖ్యం తిక్షమాపుత్రుడు సౌమనస్
నిత్యముఁ గాచు నెవ్వఁ డెద
నీగుణషట్కము లొందియుండునో.

తా. సత్యము తల్లివలెను, జ్ఞానము తండ్రితీరుగను, ధర్మము తోడఁబుట్టినవానివలెను, దయ చెలికానిగతిగ, శాంతి భార్యవలె, ఓర్పు కుమారునివలె

నియమము భోగ్యవంతులు గలవారిని గాదును.

ఉ. మానము పోవునంతటి సమంబగునాపద వచ్చినేనితా
ప్రాణము నైన విడిచును
పండగు మానము, రెండు కోయునన్
ప్రాణము దెప్పుడైన క్షణ
భంగురమౌ, భువినంతకాలమున్
మానము నిల్చుగా గనుక
మాన్యులు నైచరు మానహానికిన్

తా. మానము పోవునంతటియాపద వచ్చినేని ప్రాణమును విడిచి మానము గాపాడవలెను. ఏమన? ప్రాణమెప్పుడైనను పోవునదే. మానము భూమియున్నంతకాలముండును.

ఉ. కొంచెపు బ్రాహ్మణుండెపుడు
కోరుపరాలయు మందు భోజనం
బెంచఁగ గోగణంబు మది
నెంచును మేయగ బచ్చగడ్డి యు
త్సించు పతివ్రతామణి వి
దేశగతుండగు భర్త రాక, కాం
క్షించు నృపాల వర్యుడు మ
హోన్ రణమందున దాక శత్రులన్

తా. హీనబ్రాహ్మణుఁడు పరులయింట భోజనమును, గోవులు పచ్చగడ్డిని, పతివ్రతామణి దేశాంతరమందున్న భర్తను రాకను, రాజశ్రేష్ఠుఁడు

శత్రువులతోఁ బోరుటకు గోరుచుండును.

చ. అరయ ధనాతురుండు దగి
కాప్తుల బంధులఁజేర నీచుఁడౌ
తలఁచఁగ కాతురుండు క్రవ
తప్పు భయంబును సెన్న జెప్పు, వి
ద్యర చదు వాతురుండెపుడు
సౌఖ్యము నిద్ర యెఱుంగలేఁడు, ని
ల్పరవు క్షుదాతురుండు రుచి
పక్వ మపక్వముఁగాంచ లేఁడుగా ౧౦౫

తా. ద్రవ్యాక్రాంతునకు చెలికాండ్రు, బంధువులు లేరు. కామ ప్రకునకు సిగ్గు, తప్పు, భీతి లేదు. విద్యాసక్తునకు సౌఖ్యము, నిద్దుర లేదు. ఆకలితో నున్నవానికి రుచి, అరుచి, ఉడికినది, లేనిది తెలియదు.

ఉ. దాత దరిద్రుఁడౌటయు మి
తంపచుఁ డెంచ ధనాఢ్యుఁ డౌట కల్గు, నీ
పాలకుఁ డెచ్చు జీవగుట
భవ్యుఁ డణీయపు జీవియౌట, దు
ర్జాతుఁడు భూపతౌటయు సు
జాతుఁడు సేవకుఁడౌట కల్గు, నీ
రీతిని, గొప్ప నీగుణము
లిత్తిగ నీకలియందుఁ బొందుగాన్ ౧౦౬.

తా. దాత దరిద్రుఁడుగాను, లోభి ధనికుఁడుగాను, పాపి చిరాయువుగాను, సుకృతి అల్పాయువుగాను, కులహీనుఁడు రాజుగాను, కులీ

ముందు నీరసులుగా నగుదురు. కలికాలమహిమచే నీయాయువు నిరతిగాఁ బరిగణించును.

ఉ. ప్రొద్దుట యెండ, పీన్గుపొగ
లేయ్యస కాఁగుట, పెన్పె దానితో
డ్డిని! పొందు సేయుటయు సన్నపుఁగుంటను నీరుఁగ్రోలుటల్
తద్దయు రాత్రులందు దధి
ద్రావుట నియ్యవి పూటపూటకున్
బుద్ధినడంచు నాయువును
ద్రుంగఁగఁ జేయు క్రమక్రమంబుగాన్

తా. ఉదయముమొదలియెండ, పీనుగుపొగకాఁగుట, ముసలిదాని తో కలయుట, మురుకు గుంటలోనీరు, రాత్రులందు పెరుగుత్రావుట ఇవి బుద్ధిని ఆయువును క్షీణింపఁజేయును.

ఉ. సందె వెలుంగు, హోమపుఁబొగ
జయ్యన కాఁగుట, బాలికామణిన్
గూడుట, నిర్మలోదకము
పిల్పుగ ద్రావుట, రాత్రులందు ని
పొందుగ పాలుఁగ్రోలుటయు
పోల్పగ నియ్యవి పూటపూటకున్
మందమడంచి నాయువు
మంచిపసందుగ వృద్ధిఁజేయుగా ౧౦౮

తా. సాయంకాలపుటెండ, హోమపుపొగ కాఁగుట, బాలతో

[illegible]చుట, [illegible], రాత్రులందు పానముద్రావుట ఇది మంచి [illegible] [illegible]యును.

చ. [illegible] వంతు[illegible] యలకు
[illegible] [illegible] చాలు, మ
[illegible] [illegible]రు
[illegible]లు [illegible] నేమి? హా
[illegible] చం[illegible]
[illegible] చంద్రు[illegible] చాలనే
[illegible] మన[illegible] మన[illegible] మా
[illegible]రలు నుండుట [illegible] వేప వేల

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] వంది [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]యును
[illegible] [illegible] వ[illegible]
[illegible] [illegible]యును
[illegible] [illegible] భాషి[illegible]
[illegible] [illegible] యుపుకు
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] ౧౧

## సుంగనినీతి

తా. జగడమాడు స్వభావముగలది, ఇంటియందు దొంగతనము గలది, ఇతరుల కనుకూలముగా తిరుగునది, ఇతరులతోఁ బోయాడనాడునది, ఇతరులయింటనే వసించునది, పెనిమిటికంటె ముందుగా భుజించునది యగు భార్య నదిగుండి కరూరుల తక్లౌను విడిచిపెట్టవలెను

ఊ. కార్యములందు దాసి యతి
గాంచఁగ యోచనలందు మంత్రి సౌం
దర్యమునందు లక్ష్మి క్షమ
దాల్మికి ధాత్రి సెలంగు, భోజ్యసౌ
కర్యముఁగూర్ప మాతృవిభు
కంబున వేశ్యవిధంబు నిట్లు, ష
ట్కార్యము లాచరించునదె
కాంతుసడన్ గుల ధర్మపత్నిగా

తా. పనులయందు దాసివలె, ఆలోచనయందు మంత్రివలె, అందమునందు లక్ష్మివలె, ఓర్పునందు భూమివలె, భోజనమిడునప్పుడు తల్లివలె, పడకలో వేశ్యవలె నీ యారుగుణములచే భర్తను సంతసింపఁజేయునదియే ధర్మపత్ని.

ఉ. ఎందున బూర్వజన్మమున
నెవ్వని కింతియుకున్న కారణం
బందు దరిద్రుఁడై యలరు
నట్టి దరిద్రతచేత పాపముం
బొందుగఁజేయు నట్టితన
బొంగను దుర్గతి బొంగి వెంటియున్

బొందు దరిద్రజన్మమును
భూమిని యీగతి బుట్టఁగిట్టనో ౧౧౯

తా. క్రిందటిజన్మలో నొకరికింత పెట్టనికారణమున దరిద్రుడై జనించును. అట్టిదారిద్ర్యముచేత పాపమువచ్చును. అందుచేత నరకమును పొందును. మరల జన్మించునపుడు దరిద్రుడై మనుష్యుడై నే బుట్టుచు చచ్చుచుండును.

చ. ధనముగడించి తా దినక
ధర్మముసేయక దాఁచినట్టి యా
ధనము గృహంబునే నిలుచుఁ
దాఁజనినప్పుడు వెంటరాదుగా
జన సుత బంధు మిత్రులు శ్మ
శానముదాకనె వత్తు రావయిన్
దనదగు పుణ్యపాపములు
తక్క మరెవ్వియు వెంటనంటవో

తా. గణించిన ధనమును తా నుదినక ధర్మము సేయక దాచినట్టు మనుజుడు తాను పోయినప్పుడా ధనము గృహమందే యుండును గాని వెంటరాదు. జనులు, సుతులు, బంధువులు, మిత్రులు మాత్రము శ్మశానము వరకు మాత్రమే వత్తురు. ఆపైన తానొనర్చిన పుణ్యపాపములు తానును తోడవచ్చును. గాన ధర్మము చేయుట మంచిది.

ఉ. అప్పునొనర్చి పోయునటి
అప్ప, బజాఱుపుప్పు త్రికల్గి పో
తప్పిచరించుట ట్టి యము

తథ్యము పుత్రున కెన్న శత్రులౌ
ఒప్పులకుప్పయై యలరె
డుగ్మలి భర్తకు శత్రురాలయౌ
నొప్పగ విద్యరాని సుతుఁ
డౌపగ తండ్రికి శత్రువౌ భువిన్ ౧౮

తా. అప్పుచు నొప్పు చెప్పినతండ్రి, వ్యభిచారపు స్త్రీలగు తల్లి కుమారునకు శత్రువులు. సుందరి యగు భార్య భర్తకు శత్రురాలు. విద్యరాని తనయుఁడు తండ్రికి శత్రువగును.

ఉ. కారముచేత నాశనము
కన్నులఁ జే తభివృద్ధి నొందిపో
ల్పారెడు శ్లేష్మమట్లు భువి
నారయ దుర్జను డెప్పుడెంచు హాం
కారముచే భయంపడుట
కమ్మని మాటలచేత కోపము
ప్పారకపోవు శ్లేష్మసముఁ
డౌను నాతని నెన్ను నెమ్మిగా ౧౯

తా. కారముచేత నశించి కమ్మనచే వృద్ధినొందు శ్లేష్మమట్లు, దుర్జనుఁడు కోపమువల్ల భీతిచెందు, మంచిమాటలచే కోపమెక్కును గాన వానిని శ్లేష్మముతోఁ బోల్పనగును.

ఉ. ఆరయ వేదవిద్దెలిగి
నందకుఁగావలె నాహితాగ్ని, యా
చారపరుండు గావలెను

శాస్త్రవిచారణ గాంచినందుకున్
చారిమసంతు గాంచవలె
జాయనుగూడి సుఖించినందుకున్
తోరపు భోగదానములు
దగాగొనగా ధనముంచినందుకున్

తా. వేదము చదివినందులకు ఫలము అగ్నిహోత్రము చేయుట, శాస్త్రము చదివినందులకు ఫలము సదాచారపరుడగుట, దారతో గూడినందు లకు ఫలము సంతానమును కనుట, ధనముంచినందులకు ఫలము భోగములను దానధర్మములు చేయుట.

చ. మలినపు వస్త్రధారుని
మదాంధుని నిష్ఠురోక్తు
బలికెడువాని, రేబవలు
పాయక నిద్రను జెందువానిన్
చెలువుగ దంతధావనము
చేయనివానిని కించిపోతుకన్
వలచదు లక్ష్మి వాడిటుల
విష్ణువులో హరికుజగ్నైనగా ౧౧౭

తా. మాసినబట్టలుగట్టువానిని, సహింపరాని మాటలాడువానిని రేయింబవలు నిద్రపోవువానిని, మొగము శుభ్రముగా కడుగనివానిని, ఎప్పుడు తిండియందే శ్రద్ధను గలవానిని లక్ష్మి వరించదు. వారితరపనులయందు పాటుపడుచుందురు.

బాగ! పదివేలపర్యాల్లు తిరి
గాడుగ గాశీకివచ్చు [illegible]
బాగ! శతమూర్లు సేతుజం
మందు మునుం గగాదేవు [illegible]
బరయుగి [illegible] మాటు ఫల
మ్ముబ్బను దట్టికి [illegible]

తా. ఆనుసారము భూ[illegible] చేయుటవేళ, [illegible] [illegible] వెళ్లుటచే [illegible], మాయని [illegible] వుణ్య [illegible] [illegible] గలుగు ఫల [illegible] పారి [illegible] [illegible].

[illegible] జలా[illegible]దానమును
[illegible] దాన [illegible]
[illegible] ద్వాదశీవ[illegible] ము
పంటు [illegible]
యతి[illegible] మం[illegible]
[illegible]
[illegible] దైవతమ[illegible]
యుంచిన [illegible] లేవగా

తా. [illegible]

[illegible]
[illegible]

కూళుని చెంత సేవయును
కూరిమి విద్దెనేర్చుఁగొనుట, వ
య్యాళి ఖరంబుపై సలుపు
టారయ యూరక నవ్వుటల్ ధరన్
గోలము, లాఘవం బెసఁగు
పూరుషు కీ పనులారు నారయన్ ౧౦

తా. పిల్లలతో స్నేహము, అఱువాండ్రతోఁ గలహము, దుష్టుని చెంత కొలువు, విద్యయెఱుంగకుండుట, గాడిదపై సవారిచేయుట, ఊరక నవ్వుట యీ ఆరును పురుషునకు అవమానకరమగు సంగతులు.

ఉ. జనని జుగుప్స సేయుఁగద
జాయ సుఖంబుగ గాఁగలీయదా
జనకుఁడు సంతసింపఁడు ని
జాత్మజులున్ దరిరారు, సేవకుల్
కినుక వహింత్రు, సోదరులు
కించుకనైన వచింపరో, సఖుల్
కనరుగ దెందు నిర్ధనుఁ
గాన ధనంబు గడింపగా నగున్ ౧౧

తా. తల్లినిందించును. భార్య చెప్పినట్లు వినదు. తండ్రికి ఆనందము లేదు. కుమాళ్లు దగ్గఱకురారు. సేవకులు కోపింతురు. అన్నదమ్ములు మాటాడరు. స్నేహితులు మాటాడనైనా మాటాడరు ధనము లేనివానిని. కావున ధనము సంపాదనమునకు యత్నించవలెను.

ఉ. ఆపను గొల్వనౌను శివుఁడైనను కేశవుఁడైన నొక్కనిన్

వాస మొనర్పఁగావలయు బట్టణమందొ వనంబునందొ, సం
తోసపుచెల్మి గూర్పు యతితోడనొ భూపతితోడనో, సదా
ఖాసుగ సౌఖ్య మొందుడరియందునొ సుందరియందునో భువి౯

తా. శివుడైనను కేశవుడైన నొక్కదేవుని కొల్వవలెను. వనమందో పట్టణమందో వాసముచేయవలెను. రాజుతోడనో యతితోడనో చెలిమి చేయవలెను. కొండ గుహయందునో అతివతోనో సౌఖ్యమొందవలెను.

చ. పిలువని పేరటంబునకు
వెళ్లుట శ్రేయముకాదు, శూన్యమౌ
నిలయమునందు నొక్కరుఁడు
నిద్దుర వోవుట మేలుకాదు, పై
తెలియక నిద్ర వోవతిని
తేర్చుట నిద్దురనుండి మంచి కా
దొలసి రజస్వలైన చెలి
తోడ వచించుట లెస్సగాదుగా ౧౨౩

తా. పిలువని పేరంటమునకు వెళ్లకూడదు. పాడుగృహమందొంటిగా పరుండరాదు. నిద్రిమత్తుమీద నున్నవానిని లేపరాదు. రజస్వలైయున్న స్త్రీతో మాటాడరాదు.

చ. పలుకుట లెస్స సత్యమును
బాలిక నెల్లరు మోద మొందఁగాఁ
బలుకఁగరాదు గప్రియముఁ
బల్కుట సత్యమె యైనను గాక, ప్రి

పలుకఁగ రాదుగా నెవ్వఁడు
బద్ధము హర్ష మొసఁగును గాక, మేల్
పలుకఁగ నౌను సందరకు
భద్రము భద్రమటంచు నెప్పుడున్ ౯౧

తా. సత్యమును నిష్టముగా బల్కుట మంచిది. సత్యమైనను యిష్టము లేనప్పుడు పల్కరాదు. ఆమోదమైనప్పటికి అబద్ధమాడరాదు. ఎప్పుడును శుభము శుభమని పల్కుట మంచిది.

చ. ధనికునికంటె బంధుగుఁడు
తప్పక శ్రేష్ఠుఁడు, వానికంటె స
ద్గుణుఁ డనయోధికుం డతని
కంటెను సత్తము దుస్తమక్రియా
గుణుఁ డతఁగాని కంటెయధి
కుండగు విద్య నేర్చినట్టివాఁ
డనఘ ధనంబు, బంధుఁడు, వ
యః క్రియలందున విద్య శ్రేష్ఠమౌ.

తా. ధనికునికంటె బంధుగుఁడు శ్రేష్ఠుఁడు. బంధువునికంటె వయసు చెల్లినవాఁడు గొప్పవాఁడు. వానికంటె సత్కార్యములు చేయువాఁడు గొప్పవాఁడు. అతనికంటె విద్య నేర్చినవాఁడు గొప్పవాఁడు. ధనము, బంధుత్వము, వయస్సు, సత్క్రియ, విద్య అను వానిలో విద్య వేరైనప్పటికి విద్య ఘనమైనది

శ్రీ వే. గో. బా. లా. కృ. మా.



10829